





# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

బుధవారం | 30 జూలై 2025

పేజీలు 8




మాట్లాడుతున్న నూతన రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పివిఎన్.మాధవ్

# రాయలసీమ డిక్లరేషన్‌కు కట్టుబడి ఉన్నాం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న భాజపా నాయకులు

- సత్ఫలితాలనిస్తున్న మేకిన్ ఇండియా
- మోడీ సారధ్యంలో ఉన్నత స్థానానికి భారత్
- ఏపిలో గ్రామగ్రామాన భాజాపా జెండా ఎగరాలి
- సామాన్యుడికి న్యాయం జరిగేది భాజాపాలోనే
- ఆపరేషన్ సింధూర్ భారత్ శక్తిని ప్రపంచానికి చెప్పింది..
- భారతీయ జనతా పార్టీ ఏపి నూతన రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** రాయలసీమ అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ రూపొందించి ప్రకటించినరాయలసీమ డిక్లరేషన్‌కు కట్టుబడి ఉన్నామని ఆ పార్టీ ఏపి అధ్యక్షుడు పివి ఎన్ మాధవ్ స్పష్టం చేశారు. భాజపా ఏపి శాఖ అధ్యక్షునిగా ఎన్నికైన అనంతరం తొలిసారి రాయలసీమలో 'సారధ్యం' పేరుతో ఆయన యాత్ర ప్రారంభించారు. ఇందులో భాగంగా మంగళవారం కర్నూలు జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. అంతకు ముందు ఉదయాన్నే ఆర్ఎస్ఎస్ శాఖ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఆ తర్వాత స్థానిక చల్లాకాంపౌండ్ సమీపంలో 'ఛాయ్‌పే' చర్చా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల తో చిట్‌చాట్ చేశారు. అక్కడి నుండి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్థానిక మునిసిపల్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ నుండి మౌర్యాఇన్ హోటల్ వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం మౌర్యాఇన్‌లో ఆయన మాట్లాడారు. విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి భాజపా కర్నూలు జిల్లా అధ్యక్షుడు అక్కమ్మతోట రామకృష్ణ పరమహంస అధ్యక్షత వహించారు. శ్రీభాగ్ ఒడంబడిక మేరకుకర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాల్సి ఉందని, కూటమి ప్రభుత్వం హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు

మిగతా 2లో



నాగ పంచమి పురస్కరించుకొని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ఇంటి ఆవరణలో పుట్టకు పూజ నమస్కరిస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

# పాల నురగలు..కృష్ణమ్మ పరవళ్ళు..!

- శ్రీశైలం డ్యాం ఎనిమిది గేట్ల ద్వారా సాగర్ కు నీటి విడుదల
- డ్యాం గేట్ల పైన రంగురంగుల లైట్ల ఏర్పాటు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి 2,68,785 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. మంగళవారం సాయంత్రం వరకు 7 గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్న అధికారులు రాత్రి 8 గంటల సమయంలో మరొక గేటు ఎత్తి మొత్తం

మిగతా 2లో



డ్యాం 8 గేట్ల నుంచి నీటి విడుదల దృశ్యం

# దుద్ది చెరువుకు దిక్కెవరు..?



2లో

నీరులేక వెలవెలబోతున్న దుద్దిచెరువు దృశ్యం




గౌ||శ్రీ. బి.సి జనార్ధన్ రెడ్డి
రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు మరియు మౌళిక సదుపాయాల శాఖా మంత్రి



గౌ||శ్రీ. నారా చంద్రబాబు నాయుడు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు,



గౌ||శ్రీ. పవన్ కళ్యాణ్
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,
జనసేన పార్టీ అధినేత



గౌ||శ్రీ. నారా లోకేష్ గారు
రాష్ట్ర మంత్రి వర్యులు,
టీడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

సూర్య దినపత్రికకు
19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..

ప్రజల పక్షాన నిలబడి నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొని వస్తున్న సూర్య దిన పత్రికకు, యాజమాన్యానికి, కొలిమిగుండ్ల మండల ప్రజలకు మా ప్రియతమ నాయకులు సమాజమే దేవాలయంగా భావించి నిత్యం ప్రజా సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేస్తున్న జలదాత అపర భగీరథుడు కొలిమిగుండ్ల మండల ప్రజల ఆశా జ్యోతి పేదల పాలిట పెన్నిధి రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు మౌళిక వసతుల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి గారికి, అధికారులకు, పాఠకులకు, బంధుమిత్రులకు, విలేకరులకు, స్నేహితులకు
సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...



మూలే రామేశ్వర రెడ్డి
మండల కన్వీనర్
గొర్విమాన్‌పల్లె
కొలిమిగుండ్ల మండలం



అందె రాము
టీడీపీ నాయకుడు
కొలిమిగుండ్ల మండలం



నంద్యాల ప్రసాద్
మండల తెలుగుయువత
ప్రధాన కార్యదర్శి
మదనంతపురం గ్రామం
కొలిమిగుండ్ల మండలం



ఇటిక్యాల శివారెడ్డి
టీడీపీ నాయకుడు
ఇటిక్యాల గ్రామం
కొలిమిగుండ్ల మండలం



చంద్రశేఖర్,
మాజీ ఎంపిటిసి,
టీడీపీ నాయకులు,
కొలిమిగుండ్ల మండలం

సూర్య



# రాయలసీమ డిక్లరేషన్‌కు కట్టుబడి ఉన్నాం



ఆర్‌ఎస్‌ఎస్ కార్యక్రమంలో మాట్లాడుతున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్



వెంకటరమణ కాలనీ కేశవరెడ్డి స్కూలు ఆవరణలో మొక్కలు నాటుతున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్



రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ తో భాజపా రాష్ట్ర అధ్యక్షులు మాధవ్



కార్యకర్తలతో కలిసి భోజనం చేస్తున్న టీజీ వెంకటేష్, మాధవ్,

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకుంటోందని, ఇది హర్షణీయమని ఆయన అన్నారు. రాయలేలిన రతనాల సీమను మళ్లీ అభివృద్ధి చెందిన సీమగా చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన అన్నారు. రాయలసీమ ముఖద్వారమైన కర్నూలు జిల్లాలో దేశరక్షణకు అవసరమైన ఆయుధాల ప్రయోగాలు జరుగుతుండడం గర్వనీయమన్నారు.

నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక భారతదేశం ఆర్థికంగా బలపడిందని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న మనం ఇప్పుడు నాల్గవ స్థానానికి ఎగబాకామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ చెప్పారు. మోదీ మేకిన్ ఇండియా ప్రభావవంతంగా పని చేస్తోందని, పహల్గాం దాడి తర్వాత పాకిస్తాన్‌పై నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ భారత శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిందని, పాకిస్తాన్‌కు ముచ్చెమటలు పోయించిందని ఆయన చెప్పారు. భారత్ సొంతంగా తయారు చేసుకున్న ఆయుధాలు ఎంత శక్తివంతమైనవో ఆపరేషన్ సిందూర్ స్పష్టం చేసిందని ఆయన చెప్పారు. భారత ఆయుధాలకు ప్రపంచ వ్యాప్త మార్కెట్ దొరికిందని ఆయన తెలిపారు. పహల్గాంలో నిరాయుధులైన సామాన్య పౌరులను కాల్చి చంపిన టెర్రరిస్టులను ఎన్‌కౌంటర్ చేసిన విషయాన్ని ఆయన తెలిపారు. దేశంలో భాజపా 21 రాష్ట్రాల్లో వివిధ పార్టీలతో కలిసి అధికారంలో ఉందని ఆయన చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమైన, శక్తివంతమైన ప్రధానిగా ప్రజల్లో విశ్వాసం పొందారని ఆయన చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు ఏ దేశంలో ఉన్నా కష్టసమయాల్లో వారిని భారత్‌కు తీసుకురావడంలో మోదీ తీసుకుంటున్న చర్యలు భారతీయుల్లో నమ్మకాన్ని కలిగించాయని ఆయన చెప్పారు.

రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి ఆయకట్టుకు సాగునీరు అందించేశక్తి కూటమి ప్రభుత్వానికే ఉందని ఆయన చెప్పారు. రాయలసీమకు పెద్ద ఎత్తున పరిశ్రమలు కూడా రాబోతున్నాయని ఆయన తెలిపారు. రాయలసీమ అభివృద్ధిపై ప్రత్యేక ఆలోచన చేయాలని భాజపా కోరుతోందని ఆయన చెప్పారు. తుంగభద్ర దిగువ కాలువ కింద 1.5లక్షల ఎకరాలకు సాగు నీరు అందాల్సి ఉండగా, కేవలం 70వేల ఎకరాలకు మాత్రమే జలాలు అందుతున్నాయని, నాన్‌ఆయకట్టు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని మాధవ్ డిమాండ్ చేశారు. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్లు అరాచకాలకు పాల్పడిందని, ప్రజలు ఒక్కసారిగా అరాచక ప్రభుత్వాన్ని ఊడ్చేశారని ఆయన గుర్తు చేశారు. వైకాపా ప్రభుత్వంపై ఆయన విరుచుకుపడ్డారు. ఆలయాలకు నిలయమైన రాయలసీమలో టూరిజం అభివృద్ధి చేస్తామని ఆయన చెప్పారు.

భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామాగ్రామానికి విస్తరించాలని, ఇందుకోసం కార్యకర్తలు పని చేయాలని మాధవ్ పిలుపునిచ్చారు. నరేంద్ర మోదీని ఆదర్శంగా తీసుకుని పని చేయాలని ఆయన సూచించారు. రాయలసీమ పర్యటనలో తనకు అడుగడుగునా స్వాగతం లభించిందని, పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివస్తున్నారని ఆయన చెప్పారు. అలుపెరుగకుండా పని చేయాలని ఆయన కోరారు. కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన చెప్పారు. తనలాంటి కార్యకర్తకు రాష్ట్ర పార్టీ అధ్యక్ష పదవి దక్కడం ఒక్క భాజపాలోనే సాధ్యమని ఆయన చెప్పారు. కార్యకర్తలే భాజపా బలమని ఆయన అన్నారు.

రాజ్యసభ మాజీ సభ్యు లు, పారిశ్రామికవేత్త టి.జి.వెంకటేష్ మాట్లా డుతూ భాజపాకు రాష్ట్రంలో ఆదరణ లేద న్నది అవాస్తవ వ ంన్నది కర్నూలులో జరిగిన కార్యక్రమాలు స్పష్టం చే స్తున్నాయంన్నారు. సమావేశానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు కర్నూలు జిల్లాలో పార్టీ బలాన్ని నిర ూపించార ని ఆయన చెప్పారు. రతనాల సీమ రాయలసీమ రాళ్ల సీమగా తయారైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ పెద్ద ఎత్తున సంపదను పోగు చేసుకున్న వారెందరో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై తదితర రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టారని, ఇది రాయల సీమ అభివృద్ధికి సహకరించేది కాదని ఆయన అన్నారు. తాను మాత్రం ఇక్కడే పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు ఏర్పాటు చేశానని ఆయన గుర్తు చేశారు. చిన్ననీటి పారుదల శాఖ మంత్రిగా పని చేసిన సమయంలో ఆయ కట్టును 80వేల ఎకరాల నుండి లక్షల ఎకరాలకు పెంచా నని ఆయన చెప్పారు. వైకాపా ప్రభుత్వ హయాంలో హిందూ దేవాలయాలకు తీరని నష్టం వాటిల్లిందని ఆయ న ఆరోపించారు. దేవాలయాలపై దాడులకు పాల్పడిన వారిని గుర్తించి అరెస్టు చేసి జైలుకు పంపించాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని కోరారు.అలాంటి సంఘ విద్రోహ శక్తుల జాబితా ప్రభుత్వం వద్ద లేకపోతే తాను అందించేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన చెప్పారు.



కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్

చర్యలు తీసుకోకపోతే ఏడాది తర్వాత తాము వారిని విడిచిపెట్టమని ఆయన హెచ్చరించారు. వర్షాలు కురిస్తే ఇప్పటికీ రాయలసీమలో వజ్రాలు దొరుకతాయని, సాగునీటిని అందిస్తే బంగారు పంటలు పండుతాయని టి.జి.వెంకటేష్ చెప్పారు.

భాజపా ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం లో భాజపా శ్రేణులకు న్యాయం జరగడం లేద ని ఆరోపించారు. ఆదోని నియోజకవర్గం లో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగిన సమయంలో అన్ని స్థానాలు భాజపాకు కేటాయిస్తే గెలిపించుకువస్తామని చెప్పారు. మాధవ్‌కు పార్టీ పగ్గాలు అలవోకగా దొరలేదని, ఆయన తండ్రి కూడా పార్టీ కోసం పని చేశారని, తండ్రి బాటలో మాధవ్ ప్రయాణిస్తున్నారని, ఆ కారణంగానే రాష్ట్ర అధ్యక్ష పదవి ఆయనకు దక్కిందని ఆయన చెప్పారు. సాధారణ స్థాయి నుండి అంచలంచెలుగా ఆయన ఎదిగారని పార్థసారధి కొనియాడారు.



కార్యకర్తల విస్తృత సమావేశంలో ప్రసంగిస్తున్న ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి

కార్యక్రమంలో కోడుమూరు మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ, జిల్లా పరిశీలకుడు అంకాలరెడ్డి, చంద్రమౌళి, సునీల్‌రెడ్డి, పోలంకి రామస్వామి, కాశీవిశ్వనాథ్, విట్టా రమేష్, నగరూరు రాఘవేంద్ర, పురుషోత్తం రెడ్డి, నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

## పాల నురగలు..కృష్ణమ్మ పరవళ్ళు..!

(మొదటి పేజీ తరువాయి)

ఎనిమిది గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల చేపట్టారు.ప్రస్తుతం డ్యామ్ నీటిమట్టం 882.90అడుగులు నీటి నిల్వ సామర్థ్యం 203.8907 టీఎంసీలుగా నమోదైంది.గతంలో ఎన్నడు లేని విధంగా శ్రీశైలం జలాశయం గేట్ల పైన జల వనరుల శాఖ అధికారులు నూతన విద్యుత్ రంగురంగుల లైట్లు ఏర్పాటు చేశారు.దీంతో విద్యుత్ కాంతుల నడుమ కృష్ణమ్మ పాల నురగల పరవాళ్లను తిలకిస్తూ సందర్శకులు మంత్రముగ్ధులవుతున్నారు..

## మైనర్ బాలికపై అత్యాచారం..ఫోక్సో కేసు నమోదు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని 2వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని అజిముద్దీన్ నగర్‌కు చెందిన మహమ్మద్ రఫీ మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడడంతో తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం ఫోక్సో కేసు, ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదు చేసినట్లు 2వ పట్టణ సిఐ తెలిపారు. సిఐ తెలిపిన వివరాల మేరకు మహమ్మద్ రఫీ నగరంలో గౌండా పని చేస్తూ జీవనం కొనసాగిస్తుండేవాడు. మైనర్ బాలికను ఎవ్వరు లేని సమయంలో ఓ ఇంట్లోకి తీసుకెళ్లి అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఈ విషయాన్ని మైనర్ బాలిక తల్లిదండ్రులతో ఏడుస్తూ చెప్పడంతో తల్లిదండ్రులు అత్యాచారానికి పాల్పడినట్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహమ్మద్ రఫీపై ఫోక్సో, ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదైనట్లు తెలిపారు.

## నాగంపల్లిలో పిచ్చి కుక్క సంచారం

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మండలంలోని నాగలంపల్లి గ్రామంలో పిచ్చి కుక్క సంచారం చేస్తుండటంతో గ్రామ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. గ్రామానికి చెందిన రాజు అనే రైతుకు చెందిన వృషభ రాజులకు గత రెండు రోజుల క్రితం పిచ్చి కుక్క కరవడంతో మృతి చెందినట్లు రైతు తెలిపాడు. దాదాపు రూ.1.20 లక్షల ఎద్దులు మృతి చెందాయని ఆవేదన వ్యక్తం చేశాడు. అదే గ్రామానికి చెందిన రామస్వామి ఎద్దు పిచ్చి కుక్క కరవడంతో కోలుకోలేక మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో ఆ పిచ్చి కుక్క తిరుగుతూ కనిపించిన లేగదూడలను కరిచి గాయపరుస్తున్నట్లు గ్రామ ప్రజలు వాపోయారు. దీంతో గ్రామ ప్రజలు భయాందోళనగా ఉందని అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## దుద్ది చెరువుకు దిక్కెవరు..?

**కోసిగి మేజర్ న్యూస్:** అన్నదాతలకు కోట్లాది రూపాయలతో చెవులను నిర్మించి ఆ చెరువల ద్వారా తమ పండించిన పంటలకు సాగునీరు అందుతుందని ఆశతో ఎదురు చూస్తున్న అన్నదాతలకు దుద్దిచెరువు దిక్కనే వారులేక.. నిరాశతో ఉన్నారు. దుద్ది గ్రామ సమీపంలో కోట్లాది రూపాయలతో దాదాపుగా 3వేల ఎకరాలకుపైగా సాగునీరు అందించాలన్న లక్ష్యంతో దుద్ది ఎత్తిపోతల పథకంను నిర్మించారు. నిర్మించినప్పటి నుండి ఇప్పటివరకు సమస్యలతో కొట్టుమిట్టాడుతూనే ఉంది. ఇలా ప్రతి సంవత్సరం చెరువుకు నీళ్ళు సరఫరా చేయకుండా అధికారుల నిర్లక్ష్యం. ఒకవేళ నీటిని సరఫరాచేస్తే పైప్‌లైన్లు పగిలిపోవడం లేక మోటర్లు చెడిపోవడం ఇలా ఒకదానికొకటి ముడిపడి ఉండి సమస్యలతో దుద్ది చెరువు కొట్టుమిట్టాడుతుంది. ఒకపక్క తుంగభద్ర నది పొంగిపొర్లుతుంటే ఇక్కడ దుద్ది చెరువులో మాత్రం నీరులేక విలవిలబోతుంది. ఇప్పటికే సరైన వర్షాలు రాక పండిన పంటలు చేతికి రావాలంటే దుద్దిచెరువుకు ఎత్తుపోసి నిల్వ ఉంచిన నీటిని వాడుకుంటే ఆ పంటలు కూడా చేతికొచ్చే అవకాశాలు



పగిలిపోయిన పైప్‌లైన్‌లు

ఉంటాయని రైతులు వాపోతున్నారు. దాదాపుగా 3వేల ఎరకాలకు ఈ చెరువు కింద నీరు సరఫరా అవుతుందని.. అధికారుల నిర్లక్ష్యం వల్ల నీరు అందేటట్లు లేదని రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఎల్‌ఎల్‌సి కాలువ సమీపంలో దుద్దిచెరువు పైప్‌లైన్ పగిలపోయి నెలలు కావస్తున్నా.. ఇప్పటివరకు ఇరిగేషన్ అధికారులు కన్నెత్తి చూడలేదని రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అయితే కొంతమంది చెరువుకు నీళ్ళు పంపిణీచేసేందుకు రైతులే సొంత నిధులతో పైప్‌లైన్‌లకు మరమ్మత్తులు చేపట్టినా.. పైప్‌లైన్‌లు మళ్ళీ ధ్వంసం అయ్యాయని ఏమి చేయలేక వదిలేశామని వాపోయారు.

ఈ విషయంపై ఇరిగేషన్ అధికారులను అడగగా మరమ్మత్తులు చేపట్టేందుకు రెండు లక్షలకుపైగా ఖర్చు అవుతుందని.. ప్రతిపాదన పంపాపమని, నిధులు వస్తే చేపడుతామని అధికారులు చెప్పడం దారుణమని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి పైప్‌లైన్‌నుకు మరమ్మత్తు చేపట్టి నీటిని సరఫరా చేయాలని రైతులు మొరపెట్టుకుంటున్నారు.



పగిలిపోయిన పైప్‌లైన్‌కు మరమ్మత్తులు చేపట్టిన రైతులు(ఫైల్‌ఫోటో)

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లలో అలసత్వం వద్దు

**– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా**

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేం దుకు అన్ని శాఖలు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కార్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.

**ఆహ్వానాలు మరియు సీటింగ్ ఏర్పాట్లు :** ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఆహ్వాన పత్రికలు స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలు, ప్రజా ప్రతినిధులకు ఆహ్వానాలు పంపే బాధ్యతలను కర్నూలు ఆర్డీఓకి అప్పగించారు.

**పిల్లలకు ఇబ్బంది లేకుండా కార్యక్రమం :** పిల్లలు ఎక్కువసేపు ఎండలో నిలబడకుండా 45ని॥లలోపు సాంస్కృతిక కార్యక్రమాలు ముగించేందు కు చర్యలు తీసుకోవాలని డిఈఓను ఆదేశించారు.

**ప్రధాన ఏర్పాట్లు :** పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో బ్యారికేడింగ్, త్రాగునీటి ఏర్పాట్లు, పరిసరాల పరిశుభ్రత, మున్సిపల్ కమీషనర్ పర్యవేక్ష ణలో ఉండాలని సూచించారు. జాతీయ పతా కావిష్కరణ, పరేడ్ ఏర్పాట్లు పోలీస్ శాఖ సమ న్వయంతో చేయాలని ఆదేశించారు. ఫస్ట్ ఎయిడ్, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండా లని డిఎంహెచ్‌ఓను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం రాకుండా చూసుకో వాలని ఏపిఎస్పీ డిసిఎల్ ఎస్ఈని ఆదేశిం చారు.

**ప్రశంసా పత్రాలు :** విధి నిర్వర్తనలో అంకిత భావంతో పనిచేస్తున్న సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందించేందుకు ఆగస్టు 10 లోపు పేర్లను డిఆర్‌ఓకు పంపించాలని సూ చించారు.

**శకటాలు మరియు స్టాళ్లు :** డిఆర్‌డిఏ, డ్వామా, హౌసింగ్, వ్యవసాయ, అటవీ, పోలీస్, ఇరిగేషన్, విద్యా శాఖలతో పాటు అన్ని శాఖలు ప్రభు త్వ పథకాల అమలును ప్రతిభింబించేలా శకటాలను ఏర్పాటు చేయాల ని కలెక్టర్ ఆదేశించారు. ఐసిడిఎస్, పశు సంవర్ధక, వైద్య ఆరోగ్య, ఉద్యానవన, సాంఘీక సంక్షేమ, మైనార్టీ సంక్షేమ, అగ్నిమాపక శాఖల తో సహా అన్ని విభాగాలు స్టాళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు.

# నంద్యాల జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర పెన్సింగ్ అసోసియేషన్ ఇటీవల ప్రకటించింది. ఫెన్సింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ఎన్ రాధిక, ప్రధాన కార్యదర్శిగా ఆర్ నీలకంఠేశ్వరుడులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఫెన్సింగ్ క్రీడను అభివృద్ధి చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. గ్రామీణ, పాఠశా స్థాయిల్లోనూ ఈ క్రీడకు ప్రోత్సాహం అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. అవసరమైన ప్రాంతాలలో శిక్షణా శిబిరాలు, పోటీలు, క్రీడా పరికరాలను అందుబాటులో ఉంచి ఫెన్సింగ్ క్రీడాభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.



**అధ్యక్షురాలు రాధిక**



**ప్రధాన కార్యదర్శి నీలకంఠేశ్వరుడు**

# పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా నిర్వహించాలి

**– నగరపాలక కమీషనర్ పి.విశ్వనాథ్**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలో పారిశుద్ధ్య పనులను ఫిర్యాదులు రాకుండా పకడ్బందీగా నిర్వహించాలని నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన వెంకటరమణ కాలనీ, ప్రకాష్‌నగర్, రోజావీధి, అశోక్‌నగర్, బంగారుపేట, చల్లా కాంపౌండ్ ప్రాంతాల్లో పర్యటించారు. పారిశుద్ధ్య, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ వారానికొకసారి ప్రతివీధిలో పూడికతీత పనులు చేపట్టాలని, డ్రైనేజీ కాలువలపై ఆక్రమణలుంటే పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో సమన్వయం చేసుకుని తొలగించాలని ఆదేశించారు. డ్రైనేజీ కాలువల్లో పైపులు, ఇతరిత్రా ఆటంకాలు ఉంటే ఇంజనీరింగ్ విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లి తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఏఈ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



**పనులను పరిశీలిస్తున్న కమీషనర్**

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**నీటిని పరిశీలిస్తున్న వైద్యాధికారులు**

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మన చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని సురక్షితమైన మంచినీటిని తాగాలని జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర్ సూచించారు. మంగళవారం మండలం లోని గువ్వలకుంట్ల గ్రామంలో ఎస్సీ కాలనీలో డా. మహమ్మద్ బేగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మలేరియా వైద్య శిబిరాన్ని జిల్లా మలేరియా వైద్యా. దికారి చంద్రశేఖర్ తనిఖీ చేశారు. కాలనీలో ఉన్న మురుగు నీరు, నిల్వ ఉన్న నీటిని, చేతి పంపుల వద్ద ఆగివున్న నీటిని, కాలనీవాసులకు సరఫరా అయ్యే బావి నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచరాదని అన్నారు. శుభ్రం చేసిన నీటిని మాత్రమే తాగాలని అన్నారు. డిప్యూటి ఎంపీడీఓ సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి చిన్నస్వామి, వైద్య ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్‌లో గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై జిల్లా నోడల్ అధికారి అడిషనల్ ఎస్పీ యుగంధర్‌బాబు సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ అధ్యక్షత వహించగా నియంత్రణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నియంత్రణలో భాగంగా జిల్లాలోని గ్రామీణ పట్టణ శివారు ప్రాంతాలలో డ్రోన్ కెమెరాలను ఉపయోగించి గుర్తించిన మారుమూల, అటవీ దట్టమైన పొదలను తొలగించాలని, రైల్వే స్టేషన్‌లో ఉన్న పార్శెల్ సర్వీసుకు గంజాయి డ్రగ్స్ మొదలైనవి అక్రమంగా రవాణా జరగకుండా తనిఖీలు చేపట్టాలని, ఆన్‌లైన్‌లో, కొరియర్ సర్వీసుల ద్వారా ఏదైనా మాదకద్రవ్యాలు రవాణా జరుగుతుంటే వాటిపై నిఘా ఉంచాలన్నారు. ఈగల్ కమిటీలను ఏర్పాటు చేసి విద్యార్థుకు అవగాహన, పాఠశాలలకు 100మీటర్ల దూరంలో నిషేధిత పొగాకు, మాదకద్రవ్యాలు మొదలగు వస్తువులు విక్రయించే వ్యాపార సముదాయాలు ఏన్నాయో తనిఖీలు నిర్వహించాలన్నారు. గంజాయి, డ్రగ్స్ కేసులలో పట్టుబడిన ముద్దాయిలపై నిఘా ఉంచి ఎప్పటికప్పుడు వారి కదలికలను గమనించాలి. ఇప్పటి వరకు 9 కేసులు నమోదు కాగా, 15కేజీల గంజాయిని సీజ్ చేయడం,20మందిని అరెస్టు చేయడంతో పాటు మూడు వాహనాలు సీజ్ చేయడం జరిగిందన్నారు. డ్రగ్స్ కంట్రోల్ అధికారి హనుమన్న, జిల్లా ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి రవికుమార్, ఆళ్ళగడ్డ డిఎస్పీ ప్రమోద్, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ దాస్, రైల్వే పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ కుమారి, నంద్యాల డిఐఈఓ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.




**డ్రగ్స్ నియంత్రణపై పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్**

# లాడ్జీలలో ఆకస్మీక తనిఖీలు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రాత్రి గస్తీని పటిష్టం చేసి నేరాల నియంత్రణకు లాడ్జిలలో ఆకస్మిక తనిఖీలు చేస్తున్నట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ పోలీసు అధికారుల ను ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కర్నూలు పోలీసులు రాత్రి వేళల్లో గస్తీని పటిష్టం చేశారు. అర్థ రాత్రి దాటిన తర్వాత లాడ్జిలలో ఆక స్మిక తనిఖీలు నిర్వహించారు. లాడ్జిలలో ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసు లకు సమాచారం అందించాలని సూచించారు. అనుమానం వ్యక్త పరిచిన వారి వివ రాలను ఆరా తీశారు. లాడ్జిలో రాత్రి బస చేసే వ్యక్తుల గుర్తింపు కార్డులు తీసుకుని వివరాలు నమోదు చేయాలన్నారు. పరిసరాలు స్పష్టంగా కన్పించేలా తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని లాడ్జిల యజమానులు పోలీసులకు సహకరించాలని సూచించారు. రాత్రి వేళల్లో ఎటువంటి నేరాలు జరుగకుండా బస్టాండ్, రైల్వే స్టేషన్‌లలో రాత్రి గస్తీని పటిష్టం చేసినట్లు తెలిపారు.



**తనిఖీలు చేస్తున్న పోలీసులు**

# జిల్లాలోనే బెస్ట్ స్కూల్‌గా శిరివెళ్ల ఆదర్శ పాఠశాల

**– టీడీపీ నాయకులు యామా గుర్రప్ప**



**శిరివెళ్ల, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని శిరివెళ్ల ఆదర్శ పాఠశాల జిల్లాలోనే బెస్ట్ స్కూల్‌గా ఎంపిక కావడం పట్ల చాలా సంతోషంగా ఉందని శిరివెళ్ల టీడీపీ నాయకులు మరియు మాజీ జడ్పీటీసీ యామా గుర్రప్ప పేర్కొన్నారు. ఈ సందర్భంగా యామా గుర్రప్ప మాట్లాడుతూ మన యూనియన్ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వార్షికోత్సవ ఉత్సవాల సందర్భంగా బెస్ట్ పిఎంసి పాఠశాలలను దేశానికి అంకితం చేశారు. ఎంపికైన పాఠశాలలను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆదర్శ పాఠశాల శిరివెళ్ల బెస్ట్ పిఎం స్కూల్‌గా ఎంపిక అయినందుకు డిఈఓ జనార్ధన్ రెడ్డి, డిప్యూటి డిఈఓ శంకర్ ప్రసాద్, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇష్రత్ బేగం, పిఎం మాధవి లత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు.

# ఓఆర్‌ఎస్‌పై విద్యార్థులకు అవగాహన

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** నగరంలోని ఏపి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఓఆర్‌ఎస్ దినోత్సవం సందర్భంగా మంగళవారం రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమ సమన్వ యకర్త డాక్టర్ మహేశ్వర్ ప్రసాద్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానకాలంలో నీటికాలుష్యం, సూక్ష్మక్రిముల ప్రభావంతో అతిసార వ్యాపించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కలుషిత నీరు, ఆహారం ద్వారా అతిసారా, కలరా వ్యాధులు వ్యాపిస్తాయని, వాంతులు, విరోచనాలు, కడుపునొప్పి, దాహం, నోరు ఎండిపోవుట, మూత్ర విసర్జన తగ్గిపోవుట, కళ్లు లోనికి పోవుట, చర్మం సాగే గుణం కోల్పోవడం వంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలన్నారు. ఆహార పదార్థాలను తినరాదని, ఆహార పదార్థాలపై మూతలు ఉంచాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రొజెక్షస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.



# వివాహ ముహుర్తానికి హాజరైన బి.సి ఇందిరమ్మ

**బనగానపల్లెమేజర్,న్యూస్ :** బనగానపల్లె మండల పరిధిలోని యనకండ్ల గ్రామంలో శ్రీమతి రామతులసమ్మ కీ.శే. సాయబోయిన వేణుగోపాల్ ఏకైక పుత్రిక లక్ష్మి వైష్ణవి పెళ్లి ముహూర్త వేడుకకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ హాజరయ్యారు. వారికి తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన వధువుకు కానుకను అందజేసి ఆశీర్వదించారు.



# సంక్షోభంలో సంక్షేమ హాస్టళ్లు

**– వసతుల కల్పనలో కూటమి ప్రభుత్వం విఫలం**

**– వైకాపా విద్యార్థి విభాగపు రాష్ట్ర అధికార ప్రతినిధి గౌతమ్**

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లన్నీ సంక్షేమం లేక సంక్షోభంలోకి వెళ్లాయని వైకాపా విద్యార్థి విభాగపు రాష్ట్ర అధికార ప్రతినిధి గౌతమ్ అన్నారు. వైకాపా జిల్లా అధ్యక్షుడు ఎస్‌వి మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం జిల్లావ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్ల బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని డాక్టర్స్ కాలనీలో ఉన్న ప్రభుత్వ బిసి సంక్షేమ హాస్టల్‌ను సందర్శించి అనంతరం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థను నాశనం చేసేందుకు కుట్ర పన్నుతుందన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు మంచి వసతులను కల్పించామని నేడు కూటమి ప్రభుత్వం వసతుల కల్పనలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. కార్యక్రమంలో వైకాపా బిసి విభాగపు అధ్యక్షుడు రాఘవేంద్ర నాయుడు, సిటీ అధ్యక్షుడు స్వాములు తదితర వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.



**విద్యార్థులతో మాట్లాడుతున్న గౌతమ్**

### అక్టోబరు రెండు నాటికి సింగిల్ యూజ్

# ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించాలి

### – కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మెన్ డా.పి కృష్ణయ్య

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని ఏపి కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ మరియు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డా.పి కృష్ణయ్య జిల్లా అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే ఫలితాలు సాధ్యమవుతాయని ఆయన సూచించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషాతో కలిసి స్టేక్ హోల్డర్ విభాగాలతో సమావేశం నిర్వహించిన ఛైర్మన్ ప్లాస్టిక్ నియంత్రణపై సమీక్ష చేపట్టారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పర్యావరణానికి అత్యంత హానికరమని, అక్టోబరు 2వ తేదీ నాటికి పూర్తిగా నిషేధించేందుకు చర్యలు

**పట్టణాల్లో మున్సిపల్ కమీషనర్ల కీలక బాధ్యత :**
పట్టణాలు, నగరాల్లో ప్లాస్టిక్ వాడకం అధికంగా ఉందని ఛైర్మన్ చెప్పారు. మున్సిపల్ కమీషనర్లు ప్రధాన పాత్ర పోషించాల్సి ఉందని సూచించారు. ఒకప్పుడు గుడ్డ సంచులు, వైర్ బ్యాగులతో మార్కెట్‌కి వెళ్లేవారని ఆ పద్ధతిని తిరిగి తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలిపారు.

**రవాణా ప్రాంతాల్లో ప్రచారం :**
ఎయిర్‌పోర్ట్, రైల్వే స్టేషన్, ఏపిఎస్‌ఆర్టీసి బస్టాండ్‌లలో ప్లాస్టిక్ నిషేధంపై అడ్వర్టైజ్‌మెంట్‌ల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించాలని ఛైర్మన్ ఆదేశించారు. కమర్షియల్ ట్యాక్స్ అధికారులు తమ క్లయింట్లకు ప్లాస్టిక్ రవాణా చేస్తే జరిమానా విధిస్తామని తెలియజేయాలని సూచించారు.

**గ్రామాల్లో అవగాహన సదస్సులు :**
మెప్మా అధికారులు, మహిళా సంఘాలతో కలిసి గుడ్డ సంచులు తయారు చేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో డిపిఓ, డిఎల్‌పిఓలు ప్లాస్టిక్ నిషేధం అమలు అయ్యేలా చూడాలని ఆదేశించారు. ప్రజల్లో అవగాహన కోసం సదస్సులు నిర్వహించాలని చెప్పారు.

**ప్రత్యామ్నాయ ఉత్పత్తి యూనిట్లు :**
జ్యూట్ బ్యాగులు, బయో డిగ్రేడబుల్ సంచుల తయారీకి ఎంఎస్‌ఎంఈలు, ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాంల ద్వారా చిన్న యూనిట్లు ఏర్పాటు చేయాలని పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. ఉద్యాన పంటల సాగులో మల్చింగ్ షీట్స్‌కు ప్రత్యామ్నాయాలను గుర్తించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.

**ప్రజలు ఎక్కువగా వచ్చే ప్రాంతాల్లో నిఘా :**
ఫంక్షన్‌హాల్‌లు, కళ్యాణ మండపాలు, ఆసుపత్రులు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, మార్కెట్‌లు, దేవాలయాలు, హోటల్స్ వంటి ప్రదేశాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని ఆదేశించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయం గా గుడ్డ సంచులు, జ్యూట్ బ్యాగ్‌లు, బయో డిగ్రేడబుల్ సంచులు అందుబాటులో ఉండాలని సూచించారు.



మాట్లాడుతున్న కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ డా.పి కృష్ణయ్య



పాల్గొన్న అధికారులు

**జిల్లా కలెక్టర్ చర్యలు :**
జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా మాట్లాడుతూ అక్టోబరు 2వ తేదీనాటికి జిల్లాలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జూన్ 5వ తేదీ నుండి ప్రజల్లో అవగాహన కోసం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. మల్టీ డిపార్ట్‌మెంట్ టాస్క్‌ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసి నిషేధం కచ్చితంగా అమలవుతుందని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కిషోర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ విశ్వనాథ్, గనుల శాఖ డిడి రవిచంద్, డిఎస్ఓ రఘువీర్, డిపిఓ భాస్కర్, డిటిసి శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## దీబగుంట్ల సొసైటీ ఆత్మీయ సభలో పాల్గొన్న మంత్రి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** దీబగుంట్ల సొసైటీ ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సలిపెల ఓబుల్‌రెడ్డి శ్రీగురుదత్త గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్‌ఎండి ఫరూక్, రాష్ట్ర యువ నాయకులు ఫయాజ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ జూలెపల్లె గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు సలిపెల ఓబుల్‌రెడ్డి దీబగుంట్ల సొసైటీ చర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా డైరెక్టరు పుండీకాక్షరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి చాలా కృషి చేశారని వారిని కృషిని పార్టీ గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించడం జరిగిందన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ ప్రజలకు నిబద్ధతతో సేవ చేయాలన్నారు. పదవిని బాధ్యతగా స్వీకరించి రైతులకు అవసరమైన సేవలను అందించాలన్నారు. సొసైటీలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చుకుని వ్యవసాయపరంగా రైతులకు అవసరమైన సదుపాయాల కల్పనకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ విశ్వనాథరెడ్డి, డిఐ అస్మద్దీన్, కెసి కెనాల్ ఛైర్మన్ ఇలియాస్, కొట్టాల శివనాగిరెడ్డి, మాజీ సొసైటీ ఛైర్మన్ భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఆతీయ అభినందన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఎన్‌ఎండి ఫరూక్

## మసీదు రూములను ప్రారంభించిన మంత్రి బి.సి




శిలాఫలాకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ :** బనగానపల్లె పట్టణంలోని కొండాపేట ఏక్ కమాన్ మసీదులో కమిటీ సభ్యుల హామీలో భాగంగా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి రూ. 10లక్షలు సొంత నిధులతో ఏర్పాటు చేసిన మసీదు రూములను మంగళవారంనాడు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి చిన్నారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డికి కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అలాగే సొంత నిధులతో రూములు నిర్మించిన మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డికి ముస్లీం మైనార్టీ సోదరులు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపి వారి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న సమస్యలు త్రాగునీరు, విద్యుత్ వంటి సమస్యలను స్థానికులు మంత్రి దృష్టికి తీసుకురాగా ఆయన సమస్యలను ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని తెలిపారు. కమిటీ సభ్యులు పట్టణ ముస్లీం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా తెర్నేకల్ సురేందర్ రెడ్డి నియామకం



తెర్నేకల్ సురేందర్ రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** వైసిపి పార్టీ కర్నూలు పార్లమెంట్ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డిని వైసిపి అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చి త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల పక్షాన వైసిపి హవా చూపించాల్సిన బాధ్యత ఉందన్నారు. తనకు వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు ఇవ్వడంతో మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జననేత, పేదల పాలిట పెన్నిధి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేంతవరకు ప్రతి కార్యకర్త, ప్రతి వైసిపి అభిమాని బాధ్యతగా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. అనంతరం ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామం నుండి గ్రామ సర్పంచ్ మరియు ఆలూరు నియోజకవర్గ పంచాయతీ రాజ్ అధ్యక్షులు మొగతాల్ అరుణ్ కుమార్, ఉప సర్పంచ్ కనుకు సులోచనమ్మ, వీరన్న, ఎంపిటిసి నామాల శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి కురువ ఈరన్న, వార్డు మెంబర్ చెరువు దొడ్డెప్ప, వైసిపి మండల నాయకులు పులి నరేష్, లింగన్న, ఏసేపు, నాగన్న, నరసింహులు, సుందర్ రాజ్, మాదన్న తదితరులు కర్నూలు కార్యాలయంలో సురేందర్‌రెడ్డిని కలిసి శాలువా, పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్నికల హామీలను గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం

### – మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు కూటమి నేతలు సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పి వాటిని గాలికి వదిలేశారని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం నంద్యాల నియోజకవర్గంలోని గోస్పాడు మండల కేంద్రంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమాన్ని వైసీపీ నాయకులు అశోక్‌రెడ్డి అధ్యక్షతన విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా రవిచంద్రకిశోర్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి నేతలు రాష్ట్ర ప్రజలను సూపర్‌సిక్స్ పథకాల పేరుతో మోసం చేసి అధికారాన్ని దక్కించుకున్నారని ఇచ్చిన హామీలను, వాగ్ధానాలను గాలికి వదిలేశారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ రూపొందించిన మేనిఫెస్టోలోని పథకాలను 99శాతం అమలు చేశారని ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేర్చారని పేర్కొన్నారు. గోస్పాడులో అమ్మ ఒడి పథకంలో అర్హులైన 449 విద్యార్థుల తల్లులకు వారి ఖాతాలో నేరుగా నగదును జమచేశారని అన్నారు. అయితే కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకంలో భాగంగా కేవలం 376మంది విద్యార్థుల తల్లులకు మాత్రమే నగదును అందించారని ఈ వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ అమలు చేసే ఊసే లేదన్నారు. పొదుపు సంఘాలకు వడ్డీలు లేని రుణాలు అందించిన పరిస్థితి కనిపించలేదన్నారు. ఎస్సీ, ఎస్టీలు,




గోస్పాడులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి

మైనారిటీలకు 50సంవత్సరాలు పైబడిన అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని కూటమి ప్రభుత్వ నేతలను ప్రశ్నించారు. విద్యాసంవత్సరం ప్రారంభమైన నాటికి బదిలీ అయిన 60వేల మంది ఉపాధ్యాయులకు రెండు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం జీతాలు బకాయి పడ్డారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో 2014వరకు కాంట్రాక్ట్ ఉద్యోగులుగా ఉన్న వారిని రెగ్యులర్ చేయడం జరిగిందన్నారు. ఏపీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను ప్రతి ఇంటికి తిరిగి వాస్తవ పరిస్థితులను తెలియజెప్పాలని ప్రతి ఒక్క వైసీపీ నాయకుడు విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ప్రహ్లాదరెడ్డి, ఎంపీపీ ఆర్థర్, వైసీపీ గోస్పాడు మ ండల అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, బెక్కెం రామసుబ్బారెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## స్థాయి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

### – ఆగస్టు 1న నియామక పత్రాలు అందజేత

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరపాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం కానున్నాయి. ఎన్నికైన అభ్యర్థులకు ఆగస్టు 1న నియామక పత్రాలు అందచేస్తామని మున్సిపల్ మేనేజర్ చిన్నరాముడు తెలిపారు. మొదటగా ఏడుమంది కార్పొరేటర్లు వైసిపి తరుపున నామినేషన్ వేయగా, ఉపసంహరణ గడువు ముగిసే సమయానికి ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. దీంతో ఐదు మంది బరిలో ఉండడంతో వారు ఏకగ్రీవం కానున్నారు. అయితే వీరికి ఆగస్టు 1న స్థాయి సంఘం కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందచేస్తామన్నారు. ఏకగ్రీవం కానున్న అభ్యర్థులు షేక్ అహ్మద్, ఇప్పల నారాయణరెడ్డి, కురువ మునెమ్మ, వై వెంకటేశ్వర్లు, సి సాంబశివరావులు వున్నారు.



# మోడీనే ప్రధానిగా ప్రజలు కోరుకున్నారు

- ఆపరేషన్ సింధూర్‌లో భారత్ సత్తా ఏంటో ప్రపంచానికి చూపించాం
- అవసరమైతే పాకిస్తాన్ అంతు చూస్తాం
- చాయ్‌పే కార్యక్రమంలో ఏపి బీజేపీ అధ్యక్షుడు పివిఎన్. మాధవ్



సూర్య పత్రికను చదువుతున్న రాష్ట్ర బిజెపి నాయకులు



చాయ్‌పే కార్యక్రమంలో మాట్లాడుతున్న పివిఎన్‌వి మాధవ్

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్ :** దేశ ప్రజలు మోడీనే మరోసారి ప్రధానిగా కోరుకున్నారు కాబట్టే బిజెపి దేశవ్యాప్తంగా విజయం సాధించిందని ఏపి బిజెపి అధ్యక్షుడు పివిఎన్‌వి మాధవ్ అన్నారు. మంగళవారం కర్నూలు ఔట్‌డోర్ స్టేడియం వద్దనున్న టీషాప్ వద్ద చాయ్‌పే కార్యక్రమాన్ని ప్రజలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభి వృద్ధి చెందా లంటే కేవలం కూటమి ప్రభుత్వానికే సాధ్య మన్నారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంచాలా వెనుకబడిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాగానే రాయలసీమ ప్రాంతాని కి ప్రతీకగా నిలిచే కర్నూలుకు ఇండస్ట్రీయల్ కారిడార్‌ను ఏర్పాటు చేసుకోగలిగామన్నారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు, పవ^న్‌లు సమర్ధవంతంగా పాలన చేస్తూ ప్రపంచ దేశాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా పాకిస్తాన్‌పై భారత్ ఆర్మీ చేసిన సర్జికల్ స్ట్రైక్‌లు యువతో ఎంతో స్ఫూర్తిని నింపిందన్నారు. భారత్ వైపు ఉగ్రమూకలు చూస్తే అవసరమైతే పాకిస్తాన్ అంతు చూసేలా మన దేశ ఆర్మీ సిద్ధంగా ఉందన్నారు. చాయ్‌పే కార్యక్రమంలో భాగంగా నగరానికి చెందిన శేషఫ ణి 70ఏళ్ల కాంగ్రెస్ పాలన లో కాంగ్రెస్ పార్టీ మతతత్వ పార్టీ అని చెప్పుకోలేదని అయితే 11ఏళ్ల బిజెపి పాలనలో బిజెపి మతతత్వ పార్టీ అని కొన్ని వర్గాలకు చెందిన నాయకులు విమర్శిస్తున్నారని వీటికి మీరు బదులివ్వాలని ఏపి బిజెపి చీఫ్‌ను కోరగా ఆయన బదులిస్తూ గత పాలకుల వైఫల్యమే మనం అనుభవిస్తు న్నామని, సెక్యులరిజం అని చెప్పుకో లేక ఒక వర్గానికి మాత్రమే గత పాలకులు కొమ్ము కాశారని విమర్శించారు. అయితే మోడీ వలనే నేడు అనేక మంది ముందుకొచ్చి తమ మతాలను కాపాడుకుంటున్నారని స్పష్టం చేశారు. మరి కొంతమంది నగరవాసులు ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా పాకిస్తాన్‌పై దాడి చేయడంలో ఎందుకు వెనక్కి తగ్గారో స్పష్టం చేయాలని కోరగా స్పందించిన మాధవ్ మన భారత సైన్యం తలచుకుంటే చిటికె వేసేంత సమయంలో పాకిస్తాన్‌ను నేలమట్టం చేయగల సత్తా ఉందన్నారు. మానవతా దృక్పథం కారణంగా కొన్ని సమయాల్లో సమన్వయం పాటించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, రజక కార్పొరేషన్ చైర్మన్ 0000, బిజెపి రాష్ట్ర నాయకులు రాఘవేంద్ర, జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, పోలంకి రామస్వామి, సూర్యకుమార్, రాష్ట్ర, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం సూర్యఘర్‌తో ప్రతి ఇంటిపై వెలుగులు నింపాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్** :ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా నంద్యాల జిల్లాను గ్రీన్ ఎనర్జీగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పీఎం సూర్యఘర్ పథకంపై ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఏపీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ప్రతి ఒక్కరు పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లాను గ్రీన్ ఎనర్జీగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. ఈపథకం ద్వారా ఆదాయం పెరగడంతో పాటు పొల్యూషన్ నివారించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు దోహదపడుతుంద న్నారు. ఒకసారి ఇంటిపై కప్పుపై సోలార్ ప్యానల్ పెట్టుకుంటే 25ఏళ్ళ వరకు విద్యుత్ సమస్య ఉండదన్నారు. ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి అయితే ప్రభుత్వానికి అమ్మ వచ్చు. కరెండు పోతుందనే భయం ఉండద న్నారు. ప్రతి గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఏపీఎంలు, గ్రామాలకు




పీఎం సూర్యఘర్ పథకంపై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

వెళ్లి ప్రజాప్రతినిధులను ఎంపీటీసీ, జడ్పీటీసీ తదితరులను భాగస్వామ్యం చేసి ప్రతి ఇంటి రూఫ్‌పైన సోలార్‌ను ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. 7నియోజకవర్గాలకు 70వేల లక్ష్యం చేయాల్సి ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 100శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. మంచి పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని రాబోయే రోజులలో నంద్యాల జిల్లాను సోలార్ వెలుగులతో నింపాలన్నారు.

**కేంద్ర ప్రభుత్వ పథకాలు పటిష్టంగా అమలు చేయాలి:** జిల్లాలో కేంద్ర ప్రభుత్వ నిధుల సహకారంతో అమలువుతున్న పథకాలను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను పరిశీలించడానికి జిల్లాకు విచ్చేసిన జాతీయస్థాయి పర్యవేక్షణ కేంద్ర బృందం, జిల్లా అధికారులతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో ఆయా శాఖల ద్వారా అమలవుతున్న వివిధ పథకాలను పరిశీలించడానికి బృంద లీడర్ సంతోష్ ఫరీదా నేతృత్వంలో ఈనెల 19 నుంచి 29వరకు జాతీయస్థాయి పర్యవేక్షణ కేంద్ర బృందం జిల్లాలో పర్యటించిందన్నారు. మూడు మండలాల్లోని ఉయ్యాలవాడ, జూపాడుబంగ్లా, నంద్యాల మండలంలోని పాంపల్లి, గోవిందపల్లి, జంబులదిన్నెపారుమంచాల, జూపాడుబంగ్లా, లింగందిన్నె, భీమవరం, బిల్లలాపురం గ్రామ పంచాయతీలు సందర్శించి వివిధ కేంద్ర పథకాల కింద అమలవుతున్న పనులను పరిశీలించడంజరిగిందన్నారు. జాతీయస్థాయి పర్యవేక్షణ బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించి సూచించిన మేరకు పథకాలను అమలుపరచడంలో ఎలాంటి విధానపరమైన లోపాలు లేకుండా సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఈసమావేశంలో సభ్యులు సూర్యప్రధాన్ డ్వామా పిడి సూర్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కాషాయమయమైన కర్నూలు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :**

భాజపా రాష్ట్ర శాఖ నూతన అధ్యక్షుడిగా ఎన్నికై తొలిసారి కర్నూలు జిల్లా పర్యటనకు వచ్చిన నేపథ్యంలో కర్నూలు కాషాయమయమైంది. ఆయన రాకను పురస్కరించుకుని మునిసిపల్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ నుండి నిర్వహించిన ర్యాలీలో వందలాది మంది పాల్గొన్నారు. భాజపా జండాలు చేతబ ట్టుకుని ముస్లింలు కూడా ర్యాలీలో పాల్గొనడం ఆకట్టుకుంది. రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌తో కలిసి రాజ్యసభ మాజీ సభ్యుడు టి.జి.వెంకటేష్, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ తదితరులు ర్యాలీలో మాధవ్ వెంట ఉన్నారు. ర్యాలీ ప్రారంభం నుండి మౌర్యాఇన్ వరకు నేతలంతా నడుచుకుంటూ ర్యాలీలో పాల్గొనడం విశేషం.





# ప్రతి ఇంటికి యోగాను తీసుకెళ్లండి

## – రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్



బిజెపి అధ్యక్షుడు మాదవ్‌తో మాట్లాడుతున్న అవినాష్ శెట్టి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ప్రతి ఇంటికి యోగ సాధనను తీసుకెళ్లేలా రాష్ట్ర యోగా సంఘం కృషి చేయాలని ఏపి బిజెపి అధ్యక్షుడు పివిఎన్‌వి మాధవ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఏపి బిజెపి అధ్యక్షులు కర్నూలు పర్యటన నేపథ్యంలో రాష్ట్ర యోగా సంఘం ప్రధాన కార్యదర్శి, యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యవర్గ సభ్యుడు అవినాష్ శెట్టిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో యోగాకు మంచి ప్రాచుర్యం కలిగిందంటే కేవలం ప్రధానమంత్రి మోడీతో సాధ్యమైందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చరిత్ర సృష్టించేలా విశాఖపట్నం వేదికగా యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించి అనే రికార్డులను సాధించిందన్నారు. యోగాంధ్ర విజయవంతంలో రాష్ట్ర యోగ సంఘంతో యోగ సంస్థలు కీలకపాత్ర పోషించాయన్నారు. అనంతరం యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి మాట్లాడుతూ యోగ అభివృద్ధికి నిరంతరం సహకారం అందిస్తామని అన్నారు. యోగాంధ్ర ఇచ్చిన స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా నగరపాలక సంస్థల పరిధిలో యోగా శిక్షకులను నియమించి మంచి ఆరోగ్య సమాజాన్ని నిర్మించేలా చూడాలని బిజెపి అధ్యక్షుడు మాధవ్‌ను అవినాష్ శెట్టి కోరారు.

# రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను వేగవంతం చేయాలి



రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద పర్యటిస్తున్న సబ్ కలెక్టర్


**ఆదోని, మేజర్ న్యూస్ :** రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రజలకు త్వరితగతిన సౌకర్యం కల్పించాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం సబ్ కలెక్టర్ ఆదోని పట్టణంలోని డిఎస్పీ కార్యాలయం సమీపంలో ప్రతిపాదిత రైల్వే ఓవర్ బ్రిడ్జి స్థలాన్ని సందర్శించి రైల్వే, మున్సిపల్, ఆర్అండ్‌బి విద్యుత్ విభాగాల ఇంజనీర్లతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. ఈ సదర్భంగా సబ్ మాట్లాడుతూ, రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి కావడంతో పట్టణ ట్రాఫిక్ రద్దీ తగ్గి ప్రజలకు సౌకర్యం కలిగించడం వలన స్థల సేకరణ, ప్లానింగ్, నిర్మాణ సంబంధిత అన్ని పనులను సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్, ఆర్అండ్‌బి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ పద్మనాభ రెడ్డి, రైల్వే ఇంజనీర్లు కనకదుర్గరావు, సత్యనారాయణ, డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ సర్వేయర్స్ వేణు సూర్య, మున్సిపల్ ఇంజనీర్ గోపినాథ్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవకు రైతులు ఈకెవైసి, ఎన్‌పిసిఐ నమోదు చేసుకోవాలి



**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** అన్నదాత సుఖీభవ రైతులు ఈకెవైసి, ఎన్‌పిసిఐ నమోదు చేసుకో వాలని మండల వ్యవసాయ అధికారిణి స్వాతి తెలిపారు. మంగళవారం మండలంలోని మోత్కూరు, మాధవరం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కౌలు గుర్తిం పు కార్డులు విఆర్ఓల ద్వారా పొందాలని అన్నారు. క్రాప్ ఇన్సూరెన్స్ మొక్కజొన్న, మినుము పంటలకు జులై 31వ తేదీ వరకు, మిగిలిన పంటలు ఆగష్టు 15వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. రైతుల వివరాలు ఆర్ఎస్‌కెలలో ఉంచడం జరిగిందని రైతులు వాటిని పరిశీలించి బ్యాంకు ద్వారా ఎన్‌పిసిఐ లింకేజ్ చేసుకోవాలని తెలిపారు. ఈకెవైసి లేని రైతుల వివరాలు ఆర్ఎస్‌కెలలో ఉంచడం జరిగిందని వారు ఈకెవైసి చేయించుకోవాలని తెలిపారు.

# కూటమిలో బీజేపీకి స్థానం కల్పించండి



వినతిపత్రం అందజేస్తున్న మంత్రాలయం బిజెపి నాయకులు

**కోసిగి మేజర్ న్యూస్ :** మంత్రాలయం నియోజకవర్గంలో బిజెపి పార్టీ కార్యకర్తలతో స్థానం కల్పించి గుర్తింపు ఇవ్వాలంటూ మంత్రాలయం బిజెపి ఇన్‌చార్జి విష్ణువర్ధన్‌రెడ్డి రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు అభిరుచి మధుకు వినతిపత్రాన్ని అందజేశారు. మంగళవారం రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కర్నూలుకు రావడంతో విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో కోసిగి, మంత్రాలయం, పెద్దకడుబూరు, కౌతాళం మండల బిజెపి కార్యకర్తలు తరలివెళ్ళి శాలువాకప్పి పూలమాలతో సన్మానించారు. ఈసందర్భంగా కూటమి ప్రభుత్వంలో బిజెపి పార్టీ కార్యకర్తలకు నామినే టెడ్ పదవులు ఇవ్వాలన్నారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల్లో బిజెపిపార్టీ అభ్యర్థులను పోటీ చేసే అవకాశం కల్పించాలని ఆయన కోరారు. అలాగే రేషన్‌షాపులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మధ్యా హ్న భోజన ఏజెన్సీల వంటి వాటిలో స్థానం కల్పించాలని రాష్ట్ర అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్ళారు. మంత్రాలయం నియోజకవర్గంలో బిజెపిపార్టీ అభివృద్ధికి కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో అసెంబ్లీ కో–కోకన్వీనర్ చిర్తపల్లి ఈరన్న, మండల అధ్యక్షుడు వీరారెడ్డి, ప్రధాన కార్య దర్శి లక్ష్మన్న, నాగరాజు, సీనియర్ నాయకులు ఉప్పర బసవరాజు, తిక్కయ్య పాల్గొన్నారు.

సూర్య

బుధవారం 30 జూలై 2025

# DSC (SGT) MODEL PAPER

40. ఎమ్‌హెచ్‌ఆర్‌డి చివరి మంత్రి మరియు మొదటి విద్యామంత్రి ఎవరు?
1. పియూష్ గోయల్ 2.కపిల్ సిబాల్
3. రమేష్ పోఖిరియల్ 4. జైరాం రమేష్

41.మూల్యాంకనం అనేది అవిరళ ప్రక్రియ అని తెలిపినది?
1. మాధ్యమిక విద్యా కమిషన్
2. ప్రాతిపదికవిద్య
3. కొఠారి కమిషన్
4. ఈశ్వరి బాయ్ పటేల్ కమిటీ

42. యూనిట్, వార్షిక పరీక్షలకు మాత్రమే పరిమితమై ఉందునది?
1. మూల్యాంకనం 2. మదింపు
3. ప్రశ్నావళి 4. మాపనం

43.ఫార్మేటివ్ అసెస్మెంట్ ఎన్ని మార్కులకు నిర్వహించాలి?
1. 60 2. 100
3. 80 4. 50

44. గణితంలో విద్యా ప్రమాణాలు సంఖ్య
1. 10 2. 6 3. 5 4. 4

45.అత్యంత ఎక్కువ విశ్వసనీయత, అత్యల్ప ఆత్మాశ్రేయత కలిగిన ప్రశ్నలు
1. విషయతంత్ర 2. వ్యాసరూప
3. మౌఖిక 4. సంక్షిప్త సమాధాన

46. ఉమ్మడి సంబంధం, ఉమ్మడి ధర్మం ఆధారంగా రూపొందించబడే ప్రశ్నలు
1. ప్రశ్నరూపం 2. పురాణ ప్రశ్నలు
3. సంసర్గ ప్రశ్నలు 4. సాదృశ్య ప్రశ్నలు

47.బ్లూ ప్రింట్ నందు ఉండని పట్టిక
1. లక్ష్యాల భారత్వ పట్టిక
2. కఠిన స్థాయి భారత పట్టిక
3. ప్రశ్నకృతి భారత్వ పట్టిక

48.దీర్ఘచతురస్రం : (........) :: చతురస్రం : ఇది ఏ రకానికి చెందిన ప్రశ్న.
1 సంసర్గం 2. సాదృశ్యరూపం
3. వర్గీకరణ రూపం 4. మాస్టర్ లిస్ట్ రూపం

49.ఒక వ్యక్తి తనకు తెలిసిన విషయాలను తెలియని వ్యక్తికి తెలియజేయడం
1. జడ్‌పిడి 2. స్కీమాట
3. అనుగుణ్యత 4. బోధన

50. మూల్యాంకనం ప్రధాన ఉద్దేశ్యం కానిది
1. మార్కులు, ర్యాంకులు
2. జ్ఞాన నిర్మాణం 3. నిజ జీవిత అన్వయం
4. సామర్థ్యాల నిర్ధారణ

51. విజ్ఞానము, అవగాహన, వినియోగము, నైపుణ్యాలను పెంపొందించు ప్రశ్నల రకము.
1. వ్యాస రూప 2. లక్ష్యాత్మక
3. విషయనిష్ఠ 4. లఘు సమాధానము

52. విజ్ఞాన శాస్త్ర బోధన అభ్యసనకు, మదింపునకు శక్తివంతమైన సాధనం
1. ప్రోబ్స్ 2. వర్క్ షీట్స్
3. గ్రాఫిక్స్ 4. రూబ్రిక్స్

53. లక్ష్యాత్మక ప్రశ్నలతో సంబంధం లేనిది
1. ఒక్కమాటలో పూరించే ప్రశ్నలు
2. ఎన్నుకునే ప్రశ్నలు
3. లఘు సమాధాన ప్రశ్నలు
4. సాదృశ్య ప్రశ్నలు

54.విద్యార్థుల జ్ఞాన అవగాహనలను తొందరగా గుర్తించుటకు ఉపయోగపడే పరీక్షలు
1. మౌఖిక పరీక్షలు 2. రాత పరీక్షలు
3. ప్రయోగ పరీక్షలు 4. నియోజనాలు

55. సరి కానిది
1. రూపాత్మక 2. స్థాన నిర్దేశిత
3. సంకలన 4. లోపనిర్ధారణ

56. లోపల నిర్ధారణ పరీక్షలు విద్యార్థుల యొక్క దీనిని తెలుసుకోవటానికి వాడుతారు.
1. సాధనాస్థాయి 2. మూర్తిమత్వము
3. సృజనాత్మకత 4. అభ్యసనా సమస్యలు


57.కోర్సు పూర్తయిన తర్వాత చేసే మూల్యాంకనము
1. లోప నిర్ధారణ 2. రూపన
3. బాహ్య 4. సంగ్రహణాత్మక

58. క్రింది వాటిలో సాధన నికష
1. రేటింగ్ స్కేలు 2. ప్రజ్ఞా పరీక్ష
3. ప్రశ్నావళి 4. చెక్ లిస్ట్

59. నిర్మాణాత్మక మూల్యాంకనమును మొత్తం 100% కేటాయిస్తే ప్రాజెక్టు పనులకు, లఘు పరీక్షకు ఎంత శాతం ఉంటుంది?
1. 20%, 40% 2. 40%, 20%
3. 20%, 20% 4. 10%, 20%

60. అభ్యాసకునికి ప్రాధాన్యత ఉండే మదింపు రకము
1. స్వీయ 2. తోటి పిల్లలతో
3. జట్టు 4. పైవేవీ కావు

61. ఏ చట్టం ప్రకారం మన రాష్ట్రంలో సిసిఇ బాలల




సర్వతోముఖాభివృద్ధి సాధన దిశగా ప్రవేశపెట్టాలని నిర్ణయించారు?
1. ఆర్‌టిఇ 2009
2. ఎపిఎస్‌సిఎఫ్ 2011
3. ఎన్‌సిఎఫ్ 2005
4. ఎన్‌పిఇ 1986

62.సరైన ప్రవచనాన్ని పేర్కొనుము
ఎ. మాపనం మూల్యాంకనము ఒకటి కాదు
బి. కానీ ఒకే ప్రక్రియతో ముడిపడి ఉంటాయి.
సి. మాపనం పరిమాణాత్మకంగా ఉంటుంది.
1. ఎ,సి 2. ఎ,బి
3. ఎ,బి,సి 4. బి,సి

63. ఈ క్రింది వాటిలో మూల్యాంకనము ప్రయోజనం కానిది
1. విద్యార్థుల లక్ష్య సాధనను తెలుసుకొనుట
2. బోధనా లక్ష్యాల ఎంపికకు
3. అభ్యసన కృత్యాల ప్రభావాలను నిర్ధారించు కోవటానికి
4. విద్యా నాణ్యతను తెలుసుకోలేము.

64.సిసిఇ గ్రేడింగ్‌లో సరి కాని జత
1. 51-70 : బి ప్లస్ 2. 71-90 : ఎ
3. 41-60 :బి 4. 91-100 :ఎ ప్లస్

65. మాట్లాడే అలవాట్ల సంక్లిష్ట వ్యవస్థయే భాష అన్నది ఎవరు?
1. ఐస్లర్ 2. హాకెట్
3. సైమన్ పాటర్ 4. రామచంద్ర వర్మ

66. భాషా వేత్తల అభిప్రాయం ప్రకారం ప్రస్తుతం ప్రపంచంలో మాట్లాడే భాషల సంఖ్య
1. 5000 2. 7000
3. 2500 4. 200

67.ప్రపంచంలో తొలిగా ఒక భాష ఉండి కాలక్రమంలో అనేక భాషలు అయ్యాయి అని చెప్పే వాదానికి ఏమని పేరు?
1. బహు మూల భాషవాదం
2.ఏకభాషాభాగం
3. ఏకమూల భాషావాదం
4. బహుభాష వాదం

68. అప్రామాణికమైన 'నూరు' అనే పదానికి ప్రామాణిక రూపం ఏది?
1. పాతిక 2. వంద
3. శత 4. ఏదీకాదు

69. ప్రామాణిక భాషగా వ్యవహరించబడిన జిల్లాలు
1. ఉభయగోదావరి జిల్లాలు 2. గుంటూరు
3. కృష్ణా 4. పైవన్నీ

70. పత్రిక, రేడియో మరియు ప్రసార మాధ్యమాలలో వాడే భాష
1. మాండలిక భాష 2. ఆధునిక భాష
3. ప్రామాణిక భాష 4. గ్రాంధిక భాష

71. లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా గ్రంథకర్త ఎవరు?
1. గ్రియర్ సన్ 2. బ్లూమ్ ఫీల్డ్
3. ఛామ్ స్కి 4. క్రెషన్

72. భారతదేశంలోని భాషా కుటుంబాలు ఎన్ని?
1. 5 2. 6 3. 4 4. 3

73. According to NCF 2005, ............... is a focus area of language education.
1. Listening 2. Speaking 3 . Reading 4. Writing

74. Curriculum anticipates mainly the
1. Intended activities
2. Intended test items
3. Intended learning outcomes
4. Intended classroom practices.

75.The text book mainly contains the following aspects ..
1. Vocabulary, activities, Teaching learning material.
2. Structures, Vocabulary, Themes
3. Functions, Vocabulary, Teaching Learning Material.
4. Themes, Activities, Vocabulary.

76.The exercise in the textbook should
1. Train the students for examinations
2. Meet the learning needs of the students.
3. Match the previous question papers.
4. Meet the teaching ability of the teacher.

77.Which of the following is tripthong.
1. Peer 2. Layer
3. Now 4. Pair

78. Howmany phonemes exist in English language?
1. 16 2. 32
3. 44 4. 66

79.Evaluation is :
1. Dimensional Process
2. Multi-dimensional Process
3. Multi Process 4. All

80.Any sound with no audible noise prodeced by construction in the vocal tract, is known as :
1. consonant 2. Plosive
3. Vowel 4. Uvular

81.ఈ క్రింది వాటిలో సరైనటువంటి వాక్యాలను గుర్తించండి?
1. పవని నిర్మల ప్రభావతి గారు తూర్పుగోదావరి జిల్లాలో జన్మించారు.
2. అనాథ ఎదలో ముల్లు, స్త్రీ నాగరికత నవ్వుతోంది మొదలైన ఏడు సుప్రసిద్ధ రచనలు చేసారు.
3. మాతృభూమి పాఠ్యభాగం కథానిలయం నుండి గ్రహించబడడం జరిగినది.
4. పవన్ నిర్మల ప్రభావతి గారు పదవ తరగతి వరకు చదివినప్పటికీ కూడా చేయి తిరిగిన రచయిత్రిగా ప్రసిద్ధి చెందారు.
1. 1 & 2 సరికానివి 2. 3 & 4 సరైనవి
3. 1 & 3 సరికానివి, 2,4 సరైనవి
4. 1, 4 మాత్రమే సరైనవి.

82.భారత సాయుధ దళాల మొదటి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్‌గా పనిచేసిన సైనిక వీరుడు బిపిన్ రావత్ ఏ రాష్ట్రానికి చెందిన వారు?
1. ఉత్తరాఖండ్ 2. ఉత్తరప్రదేశ్
3. మధ్యప్రదేశ్ 4. పంజాబ్

83.సైనికుల యొక్క త్యాగాలను స్మరిస్తూ సైనిక దినోత్సవం ప్రతి సంవత్సరం ఏ తేదీన నిర్వహించడం జరుగుతుంది?
1. జనవరి 15 2. జనవరి 9
3. మార్చి 15 4. మే 14

84. అందముల చిందు తీరు తీయముల గల్గి
ముద్దుగులికెడు నుడికారములను గల్గి
లలిత జాతీయములు గల్గి యలరుచుండు
తేట తేనియా యూట మా తెనుగు మాట
తేట వెన్నెల వెలుగులు తెలుగు నుడులు.... అన్న కవి? ఎవరు?
1. నాళం కృష్ణారావు
2. సురవరం ప్రతాప్ రెడ్డి
3. ఏనుగు లక్ష్మణ కవి
4. రామకృష్ణ పరమహంస

85.ఈ క్రింది వాటిలో సరికాని జతను గుర్తించండి?
1. గరికపాటి మల్లవధాని - 18వ శతాబ్దం
2. పెరుమాళ్ళ మునెప్ప - 20వ శతాబ్దం
3. గుండ్లపల్లి నర్సమ్మ - 20వ శతాబ్దం
4. మారద వెంకయ్య - 17వ శతాబ్దం

86.తెలుగు కవయిత్రులలో నందిపాటి శేషమాంబ గారు ఒకరు. మరి ఈమె ఏ సంవత్సరంలో మరణించారు?
1. 1940 2. 1945
3. 1942 4. 1943

87.ఈ క్రింది వాటిలో సరైనటువంటి వాక్యాలను గుర్తించండి.
1. 1958వ సంవత్సరంలో నా ఉత్తరదేశ యాత్ర పేరుతో యాత్రా రచన చేసినటువంటి వారు బులుసు వెంకట రమణయ్యగారు.
2. రెండుసార్లు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం పొందారు.
3. చిన్నయ్య సూరి బాల వ్యాకరణానికి అనువాదం రాసారు.
4. గజపతులు నాటి గాథలు, దీప కళికలు ఈయన కథానికలు.
1. 1 & 2 సరైనవి 2. 2 & 3 సరైనవి
3. 3 & 4 సరైనవి. 4. 1&4 సరికానివి

88. క్రింది వాక్యాలలో గీత గీసిన పదానికి సరైన నానార్థాలు గుర్తించండి?
బ్రహ్మనాయుడు సహ పంక్తి భోజనాలు ఏర్పాటు చేసాడు.
1. దిశ, ఆశ్రయం 2. వరుస, సేన
3. చిలుక, పలక 4. చూపు, కప్పు

89.తాజ్‌మహల్ సుందరమైనది, విశాలమైనది ఏ రకమైనటువంటి వాక్యం?
1. సామాన్య 2. సంయుక్త
3. కర్తరి 4. కర్మణి

90.మణులమూట శతకం ఎవరికి సంబంధించినది?
1. మాచిరాజు శివరామరాజు
2. కంచర్ల గోపన్న
3. గుండ్లపల్లి నర్సమ్మ
4. కొండూరు వీర రాఘవాచార్యులు

# పంటల బీమాను సద్వినియోగం చేసుకోండి



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** పంటల బీమాను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలకు వ్యవసాయ అధికారి రంగా నేతాజీ కోరారు. మంగళవారం చాగలమర్రి మండలంలోని మద్దూరు మరియు నగళ్ళపాడు గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజిమాట్లాడుతూ మినుము, మొక్కజొన్న మరియు వరి నారుమళ్ళలో ఆశించే చీడపీడలు మరియు వాటి కొరకు తీసుకోవలసిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. అదే విధంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం పంట వాతావరణ ఆధారిత మరియు దిగుబడి ఆధారిత ప్రధాన్ మంత్రి ఫసల్ భీమా యోజన పథకం క్రింద పంట భీమా చేయించుకొనుటకు రైతులు తమ వాటా ప్రీమియం ను చెల్లించడానికి ఈ నెల 31 వరకు మాత్రమే గడువు ఉన్నందున ప్రతి రైతు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది. ఖరీఫ్ పంట కాలానికి ఈ పంట నమోదు ప్రక్రియ మొదలైనందున రైతులు తాము వేసిన పంటలు తప్పనిసరిగా ఈ పంటలో నమోదు చేసుకోవాలని లేని ఎడల ప్రభుత్వం నుండి పొందే పంట భీమా, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడుఅందించుపంటనష్ట పరిహారం, పంటకొనుగోలుసమయంలోమద్దతు ధరకు అమ్ముకునే అవకాశంఉండదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎ.ఈ.ఒ రేవతి, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు. పంట భీమా ప్రీమియం/ ఎకరానికి కొర్రలు160,కందులు400, ఎర్ర మిరపకాయలు -2880,జొన్నలు- 190, మొక్కజొన్న-660,మినుము.-190, ఉల్లి-450,వరి-800,ఆముదం -160 చెల్లించి పకృతి వైపరీత్యాల వల్ల సంభవించే నష్టాలను పొందవచ్చు అని తెలిపారు.

# మోడల్ స్కూల్ తరగతి గదులలోకి కోతులు



**విద్యార్థులు టిఫిన్ బాక్సులను ఎత్తుకెళ్లుతున్న వైనం..ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు**

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** గోనెగండ్ల మోడల్ స్కూల్ విద్యార్థులకు కోతుల బెడద తీవ్రమైంది. ప్రతి రోజు కోతులు తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థుల బ్యాగ్లను చిందరవందర చేయడం బ్యాగ్లలో ఉన్న తిను బండరాలను బయకు తీసుకురావడం కోతులకు పరిపాటిగా మారింది. మంగళవారం రోజు లు పాఠశాల విద్యార్థులు ఉదయం ప్రార్థన చేస్తుండగా దాదాపు 10 కోతులు పాఠశాల భవనం వెనకవైపు కిటికిలో నుంచి తరగతి గదులలోకి దూరి విద్యార్థులు తినేందుక తీసుకువచ్చుకున్న క్యారియర్లను బయటకు తీసుకువచ్చి తిని పారవేసి వెలుతున్నాయి. అలాగే విద్యార్థుల బ్యాగ్లను చిదర వదర చేసి వెళ్లడంతో విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన పాఠశాల సిబ్బంది తగు చర్యలు తీసుకోని కోతుల బారి నుంచి ఇబ్బందులు లేకుండా చూడాలని విద్యార్థులు కోరుతున్నారు.

# విద్యార్థుల తల్లిదండ్రుల మేరకే బస్సు సౌకర్యం ఏర్పాటు



**వెల్దుర్తి మేజర్ న్యూస్:** విద్యార్థుల తల్లితండ్రుల కోరిక మేరకు ఏపీఎస్ ఆర్టీసీ కర్నూలు-2 డిపో అధికారులు వెల్దుర్తి నుంచి కృష్ణగిరి మోడల్ స్కూల్ వరకు బస్సు సౌకర్యం కల్పించారు. ఈ బస్సు మంగళవారం కర్నూలు నుంచివెల్దుర్తికి ప్రయాణీకులతో చేరుకోవడం జరిగిందని ఆర్టీసీ అధికారులు తెలిపారు.అనంతరం వెల్దుర్తి పట్టణం నుంచి మోడల్ స్కూల్కు 10 కి.మీలు విద్యార్థులతో కృష్ణగిరి మోడల్ స్కూల్ కు చేరకుంది. ఈ సందర్భంగా వెల్దుర్తి పట్టణంలో విద్యార్థుల తల్లితండ్రులు ఉదయం 8 గంటలకు బస్సు ప్రారంభోత్సవాన్ని పూజలు నిర్వహించి ఆనందంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నిర్మలా కుమారి రిబ్బన్ కట్ చేయగా, టీడీపీ జిల్లా నాయకులు బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు, మాజీ ఎంపీపీ ఎల్ఈ. జ్ఞానేశ్వర్ గౌడ్, మండల అధ్యక్షుడు టి. బలరాం గౌడ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న, సీపీఐ మండల కార్యదర్శి టి. కృష్ణ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్వాకుడు చిన్న రామాంజనేయులు ప్రత్యేక పూజలు నిర్వహించి, జెండా ఊపి ప్రారంభించారు.స్పందన ద్వారా తమ అర్జీ పరిష్కరించిన జిల్లా,కలెక్టర్ పి రంజిత్ భాషకు, కర్నూలు ఆర్టీసీఅధికారులకు విద్యార్థుల తల్లితండ్రులుప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బస్సు ఏర్పాటుకు సహకరించిన టిడిపి, సీపీఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు, అతిధుల తోపాటు ఆర్టీసీ డ్రైవర్, కండెక్టర్లను పూల మాల దృశ్యాలువలతో సన్మానించి తమ కృతజ్ఞత చాటుకున్నారు. అర్జీలు,ధర్నాలు నిర్వహించి, బస్సు ఏర్పాటు కొరకు శ్రమించి,నేతృత్వం వహించిన విద్యార్థులు, తల్లితండ్రులైన ఎస్.గంగాధర్ నాయుడు, సూర్యచంద్ర, పలువురికి మిగిలిన విద్యార్థులతల్లితండ్రులు ప్రత్యేకంగా పూలమాల దృశ్యాలులతో సన్మానించారు. కార్యక్రమంలో సీపీఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ, చిన్నమాదులు,ఏఐఎస్ఎఫ్ పోరాట ఫలితమే బస్సు ఏర్పాటు జరిగిందని,150మంది విద్యార్థులకు ఒక్క బస్సు సరిపోదని, మరో బస్సు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జి. సోమన్న తెలిపారు.

# స్వర్ణపంచాయతీ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలి



**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** ఆదోని డివిజన్ పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ అధికారులు స్వర్ణపంచాయతీ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని ఆదోని డివిజన్ డీఎల్పీవో తిమ్మక్క కోరారు. మం గళవారం ఆమె గోనెగండ్లలోని చెత్త సంపదకేంద్రను పరిశీలించారు. అందులో వర్మికంపోస్టు ఎరువు ఎంత ఉన్నది అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని వీదుల్లో పర్యటించారు. ఇంటింటి కి వెళ్లి ఆ ఇంటి మహిళలతో మాట్లాడారు. ప్రతి రోజు చెత్త సేకరించేందుకు పంచాయతీ సిబ్బంది వస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్వర్ణపంచాయతీ కార్యక్రమంలో ఇండ్ల ను అన్లైన్ చేసుకోవాలని దింతో ఇంటికి సంబందించిన పూర్తి సమాచారం పంచాయతి దగ్గర ఉంటుందని తెలిపారు. కావున ప్రతి పంచాయతీలో ఈ కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. స్వర్ణపంచాయతీ కార్యక్రమంలో బాగంగా ప్యూరిఫికేష్ సక్రమంగా జరిగిందా లేదా అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని కోరారు. అలాగే డివిజన్లోని ప్రతి గ్రామా పంచాయతీ అధికారులు చెత్తతోనే సంపద సృష్టించే విధంగా చర్యలు తీసుకోని పంచాయతీలఆదాయం పెంచాలన్నారు. సేకరించిన చెత్త ద్వార వానపా ములతో సేంద్రియఎరువులు తయారు చేసిఅమ్మకాలు జరుపుతున్నారని తెలిపారు.రైతులు తమ పొలాలకు సేంద్రియ ఎరువుల కోసం గ్రామ చెత్తసంపద కేంద్రం దగ్గర సంప్రదించాలనికోరారు.ప్రజలలో అవగాహన కల్పించారు. ఈవోఆర్డీ అనం తశయన, కార్యదర్శి సతీష్, పంచాయతీ సిబ్బంది మలాంగా బాషా,సుబాన్,అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు పోరాడుతాం

**డోన్ రూరల్ మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టుల సాధనతోపాటు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పోరాడేందుకు సిపిఐ పార్టీసిద్ధంగాఉందనిసిపిఐరాష్ట్రకార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, నంద్యాల జిల్లాకార్యదర్శి రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు పీ.సుంకయ్య ,రాధాకృష్ణలు స్పష్టం చేశారు .ఆమేరకు మంగళవారం స్థానిక నక్కీ రామన్న భవన్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యమాలపురిటిగడ్డ డోన్లో ఈనెల30,31వతారీకులలోజరిగే సీపీఐజిల్లారెండవ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్లు పెడితే ధ్వంసం చేయండి అని ఎన్నికల ముందు చెప్పిన చంద్రబాబు ఇప్పుడు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసి పేద ప్రజలపై పెను బారం మోపెందుకు సిద్ధమవుతున్నాడని అన్నారు. అందుకు నిరసనగా ఆగస్టు 5వ తేదీన పెద్ద ఎత్తున విద్యుత్ ఉద్యమం చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు వారు తెలిపారు. సిపిఐ నాయకులు మోటారాముడు, నారాయణ ,పులి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చికెన్ దుకాణాలపై ఆహార భద్రత అధికారుల దాడులు



తనిఖీలు చేస్తున్న అధికారులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** పట్టణంలోని పలు చికెన్ సెంటర్లపై మంగళవారం ఆహార భద్రతఅధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఆర్ చికెన్ సెంటర్, మున్నా చికెన్ సెంటర్, ముబారక్ చికెన్ సెంటర్ తదితర చికెన్సెంటర్లపై దాడులు నిర్వహించారు. జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కూర్మ నాయకులు, ఫుడ్ ఇన్స్పెక్టర్ వెంకటరాముడు, రామచంద్ర తదితర అధికారులతో కూడిన బృందం చికెన్ సెంటర్ లను పరిశీలించి శాంపిల్స్ సేకరించడం జరిగింది. ఈ సందర్భంగాఫుడ్ ఇన్స్పెక్టర్ వెంకటరాముడు విలేకరులతో మాట్లాడుతూ ఆళ్లగడ్డ మున్సిపల్ కమిషనర్ కిషోర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాము ఇక్కడికి రావడం జరిగిందని, సేకరించిన నమూనాలను విజయవాడలోని ల్యాబ్ కు రసాయనిక పరీక్షలు నిమిత్తం పంపుతున్నట్లు తెలిపారు. నివేదికలో వచ్చే రిపోర్టును బట్టి చికెన్ సెంటర్ నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి ఉన్నారు.

## ఏబీఎం ఎయిడెడ్ పాఠశాలలో మొక్కలు నాటిన మాజీ ఎంపీపీ



**వెల్దుర్తి ,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని నాల్గవవార్డులో ఏబీఎం ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల నూతన భవనం ఆవరణలో మంగళవారం మాజీఎంపీపీ బొమ్మన దశరథ రామిరెడ్డి,చర్చి పెద్దలు, ఉపాధ్యాయిని, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ బొమ్మన దశరథ రామ్ రెడ్డి మాట్లా డుతూ పూర్వపు పాఠశాల భవనం స్థలం తామిచ్చినదేనని అదిశిధిలావస్థకు చేరుకోవడంతో పాటు,అసౌకర్యం, అపరిశుభ్రత ఉండడంతోమాజీ ఎంపీపీ బొమ్మన దశరథ రామిరెడ్డి కాలనీకి ఆనుకుని ఉన్న రూ.30 లక్షలవిలువ జేసే 30 సెంట్ల స్థలాన్ని పాఠశాలనిర్మాణానికి ఇచ్చామని తెలిపారు.అంతే కాకుండాదాదాపు రూ.6లక్షలతో తరగతి గదులు నిర్మించామన్నారు. ప్రస్తుతం బాత్రూమ్, టాయ్ లెట్నిర్మాణం జరుగుతున్నాయి. నూతనపాఠశాల భవనంలో విద్యార్థుల చేరిక, పాఠాలు మొదలయ్యాయి. పాఠశాల ఆవరణంలో పచ్చదనం, పరిశుభ్రంగా ఉండాలన్న సంకల్పంతోమొక్కల పెంపకం చేపట్టినట్లు మాజీఎంపీపీ తెలిపారు.కార్యక్రమంలో చర్చి పాస్టర్ ఏసేపు, సంఘ పెద్దలు, ఉపాధ్యాయిని రూతమ్మ, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## జడ్పీ ఛైర్మెన్ పాపిరెడ్డిని కలిసిన వైసిపి నేతలు



**తుగ్గలి ,మేజర్ న్యూస్:** కర్నూలు జిల్లా పరిషత్తు చైర్మన్ పాపిరెడ్డిను మంగళవారం వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్, జడ్పిటిసి పులికొండ నాయక్, మండల పరిషత్తు ఉపాధ్యక్షులు అద్దంకి ఎర్రనాగప్పులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో నెలకొన్న పలు సమస్యలను జడ్పీ చైర్మన్పాతిరెడ్డి దృష్టికి వారు తీసుకెళ్లారు .ముఖ్యంగా గ్రామాలలో దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేసేందుకు, గ్రామాలలో నెలకొన్న మంచినీటి సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని కోరినట్లు వారు తెలిపారు. అందుకు స్పందించిన జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# వృద్ధులకు రేషన్ సరుకులు పంపిణీ



ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకువృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్నట్లు సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ చంద్రకళ పేర్కొన్నారు. ఇంటి వద్దకే రేషన్ సరుకులు పంపిణీ ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా డీటీ మాట్లాడుతూ దివ్యాంగులు, వృద్ధులకు ఐదు రోజులు ముందుగానేవారి ఇళ్ల వద్దకు వెళ్లి సరుకులు అందిస్తున్నామని తెలిపారు. ఎమ్మిగనూరు పట్టణం, మండల పరిధిలోని ఆయా రేషన్ డీలర్ల ద్వారా ఇంటి వద్దకే రేషన్ పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. పట్టణంలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్నిచోట్ల సక్రమంగా వృద్ధులకు వికలాంగులకు రేషన్ పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు సోమల గూడూర్ భాష, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం



**డోన్ రూరల్ మేజర్ న్యూస్ :** నూర్ బాషా దూదేకుల సంక్షేమం కోసం ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయం పై డోన్ పట్టణ ఐటీడీపి ప్రధాన కార్యదర్శి బిఎడ్ బాషా హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వెనకబడిన దూదేకుల సామాజిక వర్గానికి న్యాయం చేయడం కోసంప్రత్యేకంగాఫైనాన్స్కార్పొరేషన్ఏర్పాటుకు నిర్ణయించడం రాష్ట్రంలోనీ దూదేకుల కులస్తులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగిందనితెలిపారు.ప్రభుత్వం తీసుకున్నఈ నిర్ణయం దూదేకుల కులస్తులకు తీపి కబురు లాంటిదన్నారు. టీడీపీ ప్రభుత్వానికి రాష్టంలోని 18లక్షల దూదేకుల కులస్తులు అండగా ఉన్నందుకు చంద్రబాబు రుణం తీర్చుకున్నారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య
www.suryaa.com



# సమరయోధులను స్మరించుకోవడం మన అదృష్టం

- ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఏపి బీజేపీ చీఫ్ మాధవ్, మాజీ ఎంపి టీజీ వెంకటేష్


**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్ :** దేశానికి స్వాతంత్ర్యం అందించిన సమరయోధులను స్మరించుకోవడం భారతీయులుగా మనం చేసుకున్న అదృష్టమని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ అన్నారు. మంగళవారం రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కర్నూలు పర్యటనలో భాగంగా ఏ క్యాంపులో ఉన్న స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కాంస్య విగ్రహానికి రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్, ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి, బిజెపి జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, భాజాపా రాష్ట్ర నాయకులు పోలంకి రామస్వామి, నగరూరు రాఘవేంద్రలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రాంత ప్రజలతో పాటు దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చరిత్ర శాశ్వతమైనదన్నారు. నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ జీవితం ఆనాడు స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధులదేనన్నారు. మన భాష, మన ప్రాంతం మనమందరం కలిసికట్టుగా ముందుకు వెళ్లి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడదామన్నారు. అనంతరం మాజీ ఎంపి టీజీ వెంకటేష్, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథిలు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మొట్టమొదటగా పోరాడిన వ్యక్తి ఉయ్యాలవాడ నరసింహారెడ్డిదేనని అన్నారు.



ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

# నంద్యాల జిల్లా బీజేపీలో జోష్

- రాష్ట్ర రథసారధి పర్యటనతో బీజేపీ శ్రేణుల్లో నూతనోత్సాహం
- మాధవ్ పర్యటనలో అభిరుచి మధు మార్క్
- శోభాయాత్రలో కథం తొక్కిన కాషాయం
- జిల్లాలో బీజేపీ బలంపై వాడివేడి చర్చ
- స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పర్యటన


సమావేశ వేదికపై బీజేపీ ముఖ్య నేతలతో మాధవ్ (ఫైల్‌ఫోటో)


చాయ్‌పై చర్చలో మాధవ్ (ఫైల్‌ఫోటో)


శోభాయాత్ర దృశ్యం (ఫైల్‌ఫోటో)


ఆర్ఎస్ఎస్ సమావేశంలో ప్రసంగిస్తున్న మాధవ్ (ఫైల్‌ఫోటో)

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల జిల్లా భారతీయ జనతా పార్టీలో జోష్ కనిపిస్తుంది. బీజేపీ రాష్ట్ర రథసారధి పివిఎన్ మాధవ్ పర్యటనతో బీజేపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. సారథ్యం పేరుతో మాధవ్ రాయలసీమ పర్యటనలో భాగంగా నంద్యాల జిల్లాలో జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు మార్క్ స్పష్టంగా కనిపించింది. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యటనను విజయవంతం చేశారు. ప్రధానంగా నంద్యాల జిల్లా కేంద్రంలో జరిగిన శోభాయాత్రలో కాషాయదళం కథం తొక్కింది. జిల్లా కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ప్రసంగాల తో బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాయి. మాధవ్ పర్యటన స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా సాగినట్లుగా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. జిల్లాలో బీజేపీ బలంపై వాడివేడి చర్చకు తెర లేచిన నేపథ్యంలో మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది.

సీమ పర్యటనలో భాగంగా తొలి గడప కడప పర్యటన ముగించుకొని ఆదివారం రాత్రి నంద్యాలకు వచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు ఘనస్వాగతం లభించింది. రాత్రి సూరజ్ గ్రాండ్ హోటల్‌లో బస చేసిన ఆయన సోమవారం ఉదయం చాయ్‌పై చర్చ కార్యక్రమంలో భాగంగా బ్రహ్మనందీశ్వర స్వామి దేవాలయం ప్రాంతంలో ప్రజలతో మమేకమయ్యారు. అక్కడే చిన్మయ పాఠశాలలో ఆర్ఎస్ఎస్ శాఖ సమావేశంలో పాల్గొన్నారు. ప్రక్కనే ఉన్న హనుమాన్ వ్యాయామ శాలను సందర్శించారు. వివిధ క్షేత్రాల ప్రముఖులతో సమావేశమయ్యారు. బీజేపీ కార్యాలయంలో అల్పాహారం అనంతరం శోభా యాత్రలో ఒంటేలు, అశ్వాల ప్రదర్శన, రాముడు, హరిదాసు వేష దారణలు ఆకట్టుకున్నాయి. భరతమాతకు జై అంటూ నరేంద్ర మోది నాయకత్వం వర్ధిల్లాలంటూ నినానం చేశారు. దారి పొడవున టపాసులతో ఆనందాన్ని పంచుకున్నారు. డప్పు మోతలు, చెక్క భజన, కోలాటంతో పర్యటన సాగింది. సౌజన్య ఫంక్షన్ హాల్‌కు చేరుకున్న ఆయనకు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆయన ప్రసంగంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతోపాటు రాయలసీమ అభివృద్ధే లక్ష్యంగా సందేశాన్ని అందించారు. అభిరుచి మధు తన ప్రసంగంలో కార్యకర్తలకు భరోసా కల్పించారు. లక్ష సభ్యత్వాలను స్వీకరించిన కార్యకర్తలకు పాదాభివందనం చేయడంతో ఆ ప్రాంగణం హర్షద్వానాలతో మారుమోగ్రింది. జిల్లాలో పార్టీ కోసం కష్టపడిన వారికి నామినెటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని రథసారధిని అభ్యర్థించారు. కుటుంబం కోసం కష్టపడిన విధంగా పార్టీ కోసం కష్టపడుతున్నారంటూ అభిరుచి మధు చేసిన వ్యాఖ్యలు సమావేశంలో బీజేపీ శ్రేణుల నుంచి ప్రశంసలను అందుకుంది. నంద్యాల జిల్లాను బీజేపీ కంచుకోటగా మార్చడమే లక్ష్యమంటూ కార్యకర్తల్లో మనో ధైర్యాన్ని నింపారు. ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి తన ప్రసంగంలో అభిరుచి మధు పార్టీ కోసం కష్టపడిన తీరును ప్రధానంగా ప్రస్థావిస్తూ అభిరుచి మధు సారథ్యంలో నంద్యాల జిల్లాలో బీజేపీ ఎంతో బలపడిందని చెప్పే ప్రయత్నం చేశారు. సమావేశం అనంతరం నేతలు, నాయకులు, కార్యకర్తలు ఆయనను పరిచయం చేసుకున్నారు. ఆ తర్వాత బీజేపీ జిల్లా కార్యాలయంలో పాత్రికేయులతో చిట్‌చాట్‌లో పాల్గొన్నారు. పార్టీ విధి విధానాలను స్పష్టం చేస్తూనే సీమ సమస్యలపై తెలుసుకునే ప్రయత్నం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలవుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. చివరగా రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డా. రామకృష్ణారెడ్డి స్వగృహంలో మేధావులు, వ్యాపారులతో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఏడాది కూటమి పాలనపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ పాలనకు సూచనలు సలహాలను స్వీకరించారు. అక్కడి నుంచి కేశవరెడ్డి విద్యా సంస్థల్లో రాత్రి విందులో పాల్గొన్నారు. అనంతరం ఆయన కర్నూలు జిల్లా పర్యటనకు బయలుదేరి వెళ్లిపోయారు.

# పీఎం శ్రీ పథకానికి ఓర్వకల్లు మోడల్ స్కూల్ ఎంపిక హర్షణీయం


శిలాఫలకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గౌరు చరిత, జిల్లా విద్యాశాఖాధికారి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** పిఎం శ్రీ(ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకానికి పాణ్యం నియోజకవర్గంలోని మండల కేంద్రమైన ఓర్వకల్ గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ ఎంపిక కావడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అన్నారు. మోడల్ స్కూల్ పిఎంశ్రీకు ఎంపికైన సందర్భంగా పాఠశాలలో శిలాఫలకాన్ని ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు, జిల్లా విద్యాశాఖాధికారికి విద్యార్థులతో ప్రిన్సిపల్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఎం శ్రీ పథకంలో భాగంగా పాఠశాలకు మెరుగైన సౌకర్యాలు వస్తాయని, నూతన జాతీయ విద్యావిధానం ప్రకారం ప్రత్యేక బోధన పద్దతులను అవలంభించి ప్రయోగ ఆధారిత అభ్యాసనం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుంటుందన్నారు. ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలను కూడా బలోపేతం చేస్తారని తెలిపారు. కావున విద్యార్థులు శ్రద్దతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విద్యాసాగర్, ఎంపిడిఓ శ్రీనివాసులు, మండల విద్యాధికారులు ఓంకార్ యాదవ్, శ్రీధర్ బాబు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జోషిలా వాట్స్, ఏఎంఓ రఫీ, టిడిపి మండల కన్వినర్ గోవిందరెడ్డి, నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, ఏసేపు, విద్యాకమిటీ చైర్మన్, సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజా దర్బార్


అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల టీడీపీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి బి.సి


డ్రైనేజి పనులను పరిశీలిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని జుర్రేరువాగు సమీపంలో బంగారమ్మ తోట దగ్గర నిర్మిస్తున్న డ్రైనేజి నిర్మాణ పనులను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి పరిశీలించారు. డ్రైనేజి అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బంగారమ్మతోట వద్ద రెండు వీధులలో మౌలిక సదుపాయాలు లేవంటూ స్థానికులు మంత్రి దృష్టికి తీసుకురాగా ఆయా సమస్యలు విని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని కాలనీవాసులకు హామి ఇచ్చారు. కాలనీల్లో తక్షణమే విద్యుత్, త్రాగునీరు మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.